క్లుప్తంగా

ఆర్వో ప్లాంటు వితరణ



ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న జడ్జి విష్ణువర్మ

నగరి : స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మణివాసగం ఆర్వో ప్లాంటును వితరణగా అందించారు. మంగళవారం కోర్టు ఆవరణలో ప్లాంటును ఏర్పాటు చేయగా జడ్జి విష్ణువర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వేలాయుధం, కార్యదర్శి జాన్ జోష్, సహ కార్యదర్శి కె.రాము, కోశాధికారి నాగరాజన్, సీనియర్ న్యాయవాదులు సుబ్రమణిరెడ్డి, ఏజీపీ మురళి ఉదయభాను, మురళీధర్, బాబు, ఇజి బాబు, ధరణి, హనీఫా, త్యాగరాజన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జోనల్స్ చాంపియన్‌గా నాగరాజకుప్పం స్కూల్ జట్టు



చాంపియన్ జట్టుకు కప్ అందిస్తున్న ఎంఈఓలు

నగరి : మండలంలోని నాగరాజుకుప్పం స్కూల్‌లో జరిగిన జోనల్ క్రీడల్లో భాగంగా స్పోర్ట్స్, గేమ్స్‌లో నాగరాజుకుప్పం జెడ్పీహెచ్‌ఎస్ జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. అథ్లెటిక్స్ విభాగంలో కొత్త ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. చాంపియన్ సాధించిన క్రీడాకారులను ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు కప్పులను ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీదేవి, నమశ్శివాయం, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవులు, సీనియర్ పీడీలు సురేష్, మణి, రాజేశ్వరి, సుబ్రహ్మణ్యం, గుర్రప్ప, జ్ఞానకుమార్, వేలు పాల్గొన్నారు.

భూములిచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వండి



మాట్లాడుతున్న పుణ్యమూర్తి

పుత్తూరు: వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యంలో టీటీడీకి భూములు ఇచ్చిన దళిత, గిరిజన రైతులకు ఇంటి స్థలం, టీటీడీలో ఉద్యోగం ఇవ్వాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుణ్యమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం వడమాలపేట తహసీల్దార్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు టీటీడీకి సుమారు 400 ఎకరాల భూములు ఇవ్వడం జరిగిందన్నారు. పరిహారం ఇచ్చినప్పటికీ జీవనోపాధి కోల్పోయిన పేద రైతులకు ఉద్యోగాలు కల్పించడం సమంజసం అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రభుదాసు, జయంత్‌బాబు, వెంకటేష్, మునిబాబు, దేవరాజులు, గణేష్, రైతులు చెంచయ్య, రాజయ్య, మంగమ్మ, గంగయ్య, నాగమ్మ, నిర్మల, వెంకటమ్మ, పార్వతి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

సిద్ధ వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న డాక్టర్ శ్యామ్‌రాజ్

పుత్తూరు: రోగులు సిద్ధ వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని రీసర్చ్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్‌రాజ్ తెలిపారు. మంగళవారం వడమాలపేట మండలం ఓబీఆర్ కండ్రిగ గ్రామంలో స్విమ్స్ సిద్ధ వైద్య విభాగం వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో లభిస్తున్న సహజ సిద్ధమైన మూలికలతో తయారు చేసిన కషాయాలు, మందులు, తైలాలతో ఎంతో ఉపయోగం ఉందని తెలిపారు. అలాగే చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని వివరించారు. శిబిరంలో దీర్ఘకాలిక సమస్యలకు, రక్తపోటు, ఆస్మా, రక్తహీనత వంటి వివిధ రోగులకు చికిత్స అందించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజ్యలక్ష్మి, తమిళసెల్వి, భానురేఖ, వడమాలపేట వైద్యాధికారి చక్రపాణి, సీహెచ్‌ఓ పురుషోత్తంరెడ్డి, సూపర్‌వైజర్ చంద్రమోహన్, గ్రామ సర్పంచ్ శ్రీవిద్య, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్న వైద్యులు

కార్వేటినగరంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లత, జీడీనెల్లూరు: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వెదురుకుప్పం: క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ నాగరాణి, పెనుమూరు: ఆడుదాం..ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న మండల కన్వీనర్ శేఖర్‌రాజు






ఆనందంగా ఆడుదాం.. గెలుద్దాం

- క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోండి
- యువతకు వక్తల పిలుపు
- ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు



ఎస్‌ఆర్‌పురంలో పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కార్వేటినగరం: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారని ఎంపీపీ లత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆడుదాం..ఆంధ్రా క్రీడలను సర్పంచ్ ధనుంజయవర్మ ఆధ్వర్యంలో కాగడ వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం ఎంపీడీఓ మోహన్‌మురళి క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం అనంతరం క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని 15 సచివాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆధ్వర్యంలో ఆడుదాం.. ఆంధ్రా క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి త్రిశూల్, తహసీల్దార్ రవికుమార్, ఈఓపీఆర్డీ లక్ష్మీపతి, ఈఓపీఎస్ మణి, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, పీడీలు మాండవ్య, మురళీకృష్ణరాజు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం.. ఆంధ్రా పోటీలను ఎంపీపీ అనిత లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ యువతలో మానసిక ఉల్లాసం కోసం రాష్ట్రప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. వైస్ ఎంపీపీ హరిబాబు, స్థానిక సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఎంఈఓలు గుణశేఖర్ రెడ్డి, ఆంజనేయులు శెట్టి, వ్యాయామ ఉపాధ్యాయులు సెల్వ పాండియన్, పంచాయతీ కార్యదర్శి అంజాద్ బాష, క్రీడాకారులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడా సంబరం..ప్రారంభం

వెదురుకుప్పం: మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం.. ఆంధ్రా పోటీలను ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. వెదురుకుప్పంలో ఎంపీపీ నాగరాణి, మాంబేడులో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ పురుషోత్తం, ఎంఈఓ మహేశ్వర రావు, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఎంపీటీసీలు రాధిక, రమణమ్మ, హరి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, సర్పంచ్‌లు శిల్ప, పుష్ప, శశికుమారి, గోవిందయ్య, లలిత, కవిత, ఇతర నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభం

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండల కేంద్రంలో ఆడుదాం..ఆంధ్రా క్రీడా పోటీలను మండల పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, తహసీల్దార్ కళావతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అలాగే మండలంలోని 14 సచివాలయాల్లో ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొరస్వామి, వైస్ ఎంపీపీ జ్యోతి, ఎంపీటీసీ సుభాషిణి, ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, ఎంపీడీఓ నీలకంఠేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: మండలంలో ఆడుదాం...ఆంధ్రా క్రీడలను ఎంపీపీ సరిత ఘనంగా ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రూపాసుందరి కటికపల్లి సచివాలయంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు కిట్లను అందించి యువకులతో కలసి క్రికెట్ ఆడి ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో తహసీల్దార్ బెన్నురాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, డీటీ లోకనాథపిళ్లై, నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, జనార్దన్, మణి, కుప్పయ్య, భాస్కర్ రెడ్డి, అమృతరాజ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించడానికే..

పాలసముద్రం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలను మండల ప్రత్యేక అధికారి చంద్రసురేష్, ఎంపీడీఓ రామనాథరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. మొదటి రోజు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీటీసీ గోవిందరాజ్, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మహేష్ బాబు, అనురేఖ, శేఖ, హెచ్‌ఎం మీనాక్షి, సుబ్రమణ్యంరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.





పాలసముద్రం: పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రీకావేరిరాజుపురంలో ఖోఖో ఆడుతున్న మహిళలు, వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

క్రీడాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం



పుత్తూరులో పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి

పుత్తూరు: క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, అందుకు ఆడుదాం.. ఆంధ్రా పోటీలే నిదర్శనమని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో పుత్తూరు పురపాలక సంఘం పరిధిలోని 13 వార్డు సచివాలయాలకు సంబంధించిన పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు దశల్లో జరుగుతున్న ఈ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, తహసీల్దార్ జె.పరమేశ్వరస్వామి, ఎంఈఓ తిరుమలరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

వడమాలపేటలో: ఏఎంపురం సచివాలయ పరిధిలో ఆడుదాం.. ఆంధ్రా పోటీలను జేసీఎస్ కన్వీనర్ సురేష్‌రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకొంటున్న మున్సిపల్ చైర్మన్ హరి



వడమాలపేటలో పోటీలను ప్రారంభిస్తున్న జేసీఎస్ కన్వీనర్ సురేష్‌రాజు

ట్యాలీ కోర్సుతో ఉద్యోగ అవకాశాలు

పుత్తూరు: ట్యాలీ కోర్సు చేసిన వారికి ఆధునిక ప్రపంచంలో ఉత్పత్తి, సేవా రంగాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 50 రోజుల పాటు నిర్వహించిన ట్యాలీ కోర్సు ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ట్యాలీ సర్టిఫికెట్ కోర్సు వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ కోర్సుల్లో సమాచారంలో వాస్తవికత, అధిక సమాచారాన్ని సక్రమంగా మదింపు చేయడం, మూల్యాంకనంలో మానవ తప్పిదాన్ని నివారించడం, వ్యాపారాన్ని సులభతరం చేయడం వంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్నారు. కోర్సు ప్రాధాన్యత, డిమాండ్‌ను వివరించారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోర్సు సమన్వయకర్త డాక్టర్ జి.తిరుమలయ్య, అధ్యాపకులు దేవకి, వాసవి, గంగయ్య, శ్రీనివాసులు, మురళీమోహన్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మీబాయి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.



ట్యాలీ కోర్సు సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారి



ఆలయంలో ఐఏఎస్ అధికారి శ్రీధర్

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సెక్రటరీ బి.శ్రీధర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఎంజీఎం గ్రూప్స్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జునాయుడు, గుడ్లూరు మయూర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో టీకాలు ఇవ్వాలి



గర్భిణులు, బాలింతల ఆన్‌లైన్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పాలసముద్రం : ఐదేళ్లలోపు పిల్లలకు, గర్భిణులకు సకాలంలో టీకాలు వేయాలని జిల్లా గణాంక అధికారి జార్జి, ప్రోగ్రాం ఆఫీసర్ రామ్మోహన్ తెలిపారు. మంగళవారం కృష్ణజమ్మపురం సచివాలయ పరిధిలో జరుగుతున్న మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు గర్భిణులుకు టీకాల ఆవశ్యకతను వివరించారు. ముఖ్యంగా బిడ్డకు బిడ్డకు మధ్య మూడు సంవత్సరాలు అంతరం పాటించాలన్నారు. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిదన్నారు. పిల్లలకు ఐఎఫ్‌ఏ, విటమిన్–ఏ సిరప్ వేయాలన్నారు. హెచ్‌బీఎస్‌పీ, హెచ్‌బీవైసీ రిపోర్టులను యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ రేణుక, సూపర్‌వైజర్ సుశీల, మురళి, సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే ఆడుదాం.. ఆంధ్రా ఓ చరిత్ర



నగరి: ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభిస్తున్న మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి



నగరి: ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నీలమేఘం

- వందకోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా గొప్ప క్రీడాసంబరం
- క్రీడాకారులతో కళకళలాడిన మైదానాలు
- మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి : ఆడుదాం ఆంధ్రా.. నూతన క్రీడాచరిత్ర అని మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముడిపల్లి సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను ప్రారంభించారు. క్రీడాకారులకు ప్రభుత్వం అందించిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే ఈ క్రీడాసంబరాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. వంద కోట్ల వ్యయంతో నిర్వహించే ఐదు క్రీడాంశాల్లో 34.19 లక్షల మంది క్రీడాకారుల నమోదు చేసుకున్నారంటే క్రీడాకారులు ఎంత ఉత్సాహంగా ఉన్నారో అర్థమవుతోందన్నారు. బాలికలు కూడా ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొనడం హర్షదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లీలామాధవి, ప్రత్యేక అధికారి వాసు, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, డిల్లీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతిభకు ఉజ్వల భవిష్యత్..

ప్రతిభకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో ఉజ్వల భవిష్యత్ ఖాయమని మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. స్థానిక డిగ్రీకళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యతను ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుజన, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, వైస్‌చైర్మన్లు వెంకటరత్నం రెడ్డి, సచివాలయ కన్వీనర్ దయానిధి, బాలన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పీడీలు, పీఈటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆడుదాం...ఆంధ్రా ప్రారంభం

విజయపురం (నగరి): మండలంలో ఆడుదాం... ఆంధ్రా క్రీడాపోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 12 సచివాలయాల పరిధిలో ఈ క్రీడాపోటీలను ప్రారంభించారు. మండలకేంద్రంలో ఎంపీడీఓ హరిప్రసాద్, ఎంఈఓ ఆంజనేయులు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా చూడాలని, అప్పుడే విజయం సాధించగలమన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనంతో పాటు, వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: మండల కేంద్రం నింద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ దీప ఆడుదాం.. ఆంధ్రా పోటీలను అధికారులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి సతీష్ కుమార్, వైస్ ఎంపీపీ శుభ, ఎంపీడీఓ అరుణ, ఎంఈఓ శ్రీధర్ రాజు, సర్పంచ్ బాబురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, మేరి పాల్గొన్నారు.



నింద్రలో పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



విజయపురం: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు



విజయపురం: క్రీడాకారులకు భోజనం అందిస్తున్న అధికారులు

వైభవంగా దత్తాత్రేయస్వామి జయంతి



రథంపై ఊరేగుతున్న శ్రీషిర్డీ సాయిబాబా

పుత్తూరు: శ్రీదత్తాత్రేయస్వామి జయంతి వేడుకలను మంగళవారం స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం బాబాకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలు నిర్వహించిన శ్రీదత్త చరిత్ర పారాయణంలో దత్తాత్రేయ స్వామి అంశావతారాల్లో సంపూర్ణ దత్తాత్రేయ అవతారమే శ్రీ షిర్డీసాయిబాబా అని వివరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం బాబాను పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి రథంలో కొలువుదీర్చారు. భక్తి కీర్తనల నడుమ పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు బాబాకు కర్పూర నీరాజనాలు ఇచ్చారు.

కండలేరులో 13.055 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 13.055టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్‌రేగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40,పిన్నేరు వాగుకు5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్ కు10, క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.